# మద్దతు మూలస్తంభాలు

## Pillars of Support

**Srdja Popovic, Slobodan Djinovic, Andrej Milivojevic, Hardy Merriman, and Ivan Marovic**

From the book: 'CANVAS Core Curriculum:
A Guide to Effective Nonviolent Struggle'
Centre for Allied Nonviolent Action and Strategies, 2007
Translation: March 2018

# మద్దతు మూలస్తంభాలు

పాలకులు తామే శిస్తులు, పన్నులు వసూలు చేయలేరు, అణిచివేత చట్టాలను, నియమనిబంధనలను అమలు చేయలేరు, రైళ్ళు సమయానికి నడిచేలా చేయలేరు. జాతీయ బడ్జెటును తయారు చేయలేరు, రోడ్లపై ట్రాఫిక్కును అదుపు చేయలేరు, ఓడరేవులు నిర్వహించలేరు, కరెన్సీ ముద్రించలేరు, రోడ్లు మరమ్మత్తు చేయలేరు, పోలీసులకు, సైన్యానికి శిక్షణ ఇవ్వలేరు, పోస్టల్ స్టాంపులు జారీ చేయలేరు, చివరకు ఒక ఆవు పాలు కూడా పితకలేరు. ఈ సేవలన్నీ ప్రజలు పాలకులకు అందజేస్తారు. అనేక సంస్థల ద్వారా ఈ సేవలను ప్రజలే అందిస్తారు. ఈ సేవలు, నైపుణ్యాలు అందించడం మానేస్తే పాలకులు పాలించలేరు. సమాజంలో రాజకీయాధికారానికి సంబంధించిన ఈ స్వభావాన్ని మనం అర్థం చేసుకుంటే రాజకీయాధికారం ఎలా చెలాయిస్తారో కూడా అర్థం చేసుకోవాలి. సమాజంలో అధికారం కలిగి ఉన్నవారు ముఖ్యంగా ప్రజలే. అయితే సంస్థాగతంగా, వ్యవస్థాగతంగా పనిచేస్తున్నప్పుడు ఆ అధికారాన్ని ఆచరణలో పెడతారు. ఉదాహరణకు పోలీసు, ప్రభుత్వాధికారులు, కార్మిక సంఘాలు, వర్తకసంఘాలు వగైరా. ఇందులో కొన్ని సంస్థలు రాజ్యానికి మద్దతిస్తే, కొన్ని ప్రజాప్రతిఘటనకు మద్దతివ్వవచ్చు.

ఇలా మద్దతిచ్చే సంస్థలను మనం మద్దతు మూలస్తంభాలంటున్నాం. ఎందుకంటే సమాజంలో అధికారానికి మద్దతిచ్చేది ఇవే. ఒక అహింసాత్మక పోరాటం ప్రారంభంలో ఈ సంస్థల్లో ఎక్కువ భాగం ప్రత్యర్థికే మద్దతివ్వడం జరగొచ్చు. అయితే ఈ సంస్థలు ప్రత్యర్థికి మద్దతును మానుకోవడం ప్రారంభమైతే (కొన్ని చురుకుగా అహింసాత్మక పోరాటానికి మద్దతివ్వడం కూడా ప్రారంభం కావచ్చు.) అప్పుడు ప్రత్యర్థి తన నియంత్రణను కాపాడుకోవడం ఎంతోకాలం సాధ్యం కాదు.

**TIP**


ప్రజల మద్దతు లేకపోతే పాలకులు పాలించలేరు.

**Spo1:** మద్దతు మూలస్తంభాలను నిర్వచించండి

మనం మద్దతు మూలస్తంభాలను క్రింది విధంగా నిర్వచిద్దాం

*రాజ్యవ్యవస్థకు తన అధికారబలం కొనసాగించడానికి, విస్తరించడానికి అవసరమైన అధికార వనరులను అందించే సమాజంలోని సంస్థలు మద్దతు మూలస్తంభాలు.*

Waging Nonviolent Struggle లో డా.జీన్ షార్ప్




ప్రతి సమాజంలోను అనేక మద్దతు మూలస్థంభాలుంటాయి. అవి : పోలీసు, సైన్యం, పాలనా సంస్థలు అంటే న్యాయవ్యవస్థ, ఎన్నికల కమీషన్, సివిల్ సర్వెంట్స్, విద్యావ్యవస్థ, వ్యవస్థీకృత ధార్మిక సంస్థలు, రాజ్యం అదుపులో ఉన్న మీడియా, వ్యాపారవర్గం, ఇతర సంస్థలు

## కీలకం

మద్దతు మూలస్తంభాలకు, సామాజిక కార్యకలాపాలకు మధ్య తేడా అర్థం చేసుకోవాలి.

## TIP

అహింసాత్మక చర్యల లక్ష్యాలను ప్రభావవంతంగా నిర్ణయించుకోవాలి. మద్దతు మూలస్తంభాల్లో చొచ్చుకుపోయేటదు లు, వాటి నుంచి బయటకు లాగడానికి ప్రయత్నించాలి.

మనం సామాజిక కార్యకలాపాలు అంటే "ఆర్థిక", లేదా "ధార్మిక" కార్యకలాపాలను మద్దతు మూలస్థంభాలుగా పేర్కొనలేదని గమనించాలి. సామాజిక కార్యకలాపాలను తయారు చేసి అమలు చేసే సంస్తలే మద్దతు మూలస్తంభాలు. మీరు సమాజాన్ని ప్రభావితం చేయాలంటే, సంస్థలను (మద్దతు మూలస్తంభాలను), ఉనికిలో ఉన్న అధికారకట్టడానికి మద్దతిచ్చే సంస్థలను, సామాజిక కార్యకలాపాలను గుర్తించాలి.

### SOP 2

**వివిధ మద్దతు మూలస్తంభాల నుంచి బయటకు రావడానికి, లోపలికి చొచ్చుకువెళ్ళడానికి మధ్య భేదం గుర్తించాలి.**

వివిధ మద్దతు మూలస్తంభాల్లో ప్రజల వ్యవహారశైలిని ప్రభావితం చేసే మార్గాలను కనిపెట్టడం అహింసాత్మక పోరాటంలో కీలకమైనది.

- ప్రత్యర్థి పట్ల వారిలోనిమ విధేయతను తుడిచేయడం
- వారి నైపుణ్యాలు, జ్ఞానం, వనరులు, కాలం మీ ప్రత్యర్థికి ఇవ్వకుండా నిరాకరించేలా వారిని ఒప్పించడం.
-

అహింసాత్మక పోరాటం ఒక నిర్దిష్ట మద్దతు మూలస్తంభాన్ని ప్రభావితం చేయగలిగినప్పుడు ఆ సంస్థలోని వ్యక్తులు మీ ప్రత్యర్థికి తమ మద్దతు ఉపసంహరించుకునే మార్గాలు కనుగొంటారు. ప్రత్యర్థి ఆదేశాల పట్ల అవిధేయత, ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం లేదా చాలా నెమ్మదిగా అమలు చేయడం, అసంపూర్ణంగా అమలు చేయడం చేస్తారు. కొన్ని సంస్థల్లోని వ్యక్తులు బాహాటంగా కూడా మీ ఉద్యమానికి మద్దతివ్వడం ప్రారంభిస్తారు.

వివిధ మద్దతు మూలస్తంభాల వ్యవహారశైలిని ప్రభావితం చేయడానికి అవసరమైన విషయమేమంటే, ఆ సంస్థలోని వ్యక్తులను మీ ఉద్యమం వైపునకు ఆకర్షించడానికి, మీ ఉద్యమానికి దూరంగా నెట్టేయడానికి మధ్య భేదాన్ని గుర్తించాలి.

ఉదాహరణకు ఇంతకు ముందు పేజీలో చూసిన చిత్రం ప్రకారం, సైన్యంలోని సైనికుల విధేయతను తుడిచేయాలనుకుంటే, ఇంతకు ముందు విజయవంతంగా పనిచేసిన ఉద్యమాలు వారితో మాట్లాడి సాధించాయి.



వారితో వీధుల్లో కలిసి మాట్లాడి, వారు కూడా పౌరులే, తండ్రులు, కుమారులు, భర్తలే అని గుర్తు చేసి వారి లోని దేశభక్తి భావనకు అప్పీలు చేసి, ప్రస్తుత ప్రభుత్వం కన్నా ప్రతిపక్షం ద్వారా నడిచే సమాజం వారికి, వారి కుటుంబానికి మేలైనదని నచ్చచెప్పి ఒప్పించారు. దీనివల్ల సైనికుల విధేయత అధికార కేంద్రానికి దూరమైంది. ప్రతిపక్షానికి దగ్గరైంది. దీనికి విరుద్ధంగా సైనికులను వీధుల్లో బెదిరించడం, వారిపై రాళ్ళు విసరడం, ఇతర హింసాత్మక చర్యలకు పాల్పడడం చేసిన ఉద్యమాల్లో వారు అధికారకేంద్రానికి మరింత దగ్గరయ్యారు. అందువల్లనే కొన్ని అణిచివేత ప్రభుత్వాలు ప్రతిపక్షాలు హింసాత్మక చర్యలకు పాల్పడేలా రెచ్చగొడతాయి. దానివల్ల వారి సైనికులు వారి అధీనంలో మరింత ఎక్కువగా ఉంటారని, ఆదేశాలు వెంటనే అమలు చేస్తారని వారికి తెలుసు.

### SOP 3

**ప్రతి మూలస్తంభం ద్వారా అధికారం ఎలా ఆచరణలో ఉంటుందో నిర్వచించాలి. సమాజంలో ప్రతి మూలస్తంభం ప్రాముఖ్యత ఏమిటో అంచనా వేయాలి.**

ఈ సెక్షనులో మనం కొన్ని మద్దతు మూలస్తంభాల సాధారణ లక్షణాలను సమీక్షించుకున్నాం.